apmas

AEIN
Aide à l'Enfance
de l'Inde et du Népal

# సన్న జీవాల పెంపకం లో విత్తనపు పొట్టేలు /మేక పోతు ప్రాముఖ్యత మరియు ఎంపిక



గొర్రెలు/మేకల పెంపకంలో విత్తన పొట్టేలు/ మేకపోతుల ప్రాముఖ్యత ఎంతో ఉంది. మంద ఆరోగ్యం, అభివృద్ధి, మరియు ఆదాయం 50% పొట్టేలు పైనే ఆధారపడివుంటుంది కనుకనే పొట్టేలును/మేకపోతు **"మందకు సగం బలం అని అంటారు"**. ఒక ఆడ గొర్రె నుండి సంవత్సర కాలంలో ఒకటి లేదా రెండు కంటే ఎక్కువ పిల్లలు పొందలేము. కాని ఒక విత్తన పొట్టేలు/మేకపోతుతో సంవత్సర కాలములో 50-70 పిల్లలు జన్మించే అవకాశము కలదు. కాబట్టి మంచి శ్రేష్టమైన,ఆరోగ్యమైన, ఉత్తమ జాతి లక్షణాలు కలిగిన పొట్టేలును/మేకపోతును ఎంపిక చేసుకోవాలి. పొట్టేలు/మేకపోతు యొక్క సామర్థ్యం దాని ద్వారా జన్మించిన పిల్లల వలన ఋజువవుతుంది.

సాధారణంగా జీవాల పెంపకందార్లు తమ మందలో పుట్టిన ఒక మగపిల్లను విత్తన పొట్టేలుగా వాడుతారు. ఇది సరైన పద్దతి కాదు. ఎందుకంటే అది రక్తసంబంధ సంతతిపైననే దాటడం వలన క్రింద పేర్కొన్న జన్యుపరమైన అనర్థాలు వాటిల్లుతాయి.

- మందలో చూడి గొర్రెలు ఈసుక పోవడం.
- పుట్టే పిల్లలు బలహీనంగా ఉండి మరణాలకు గురవుతాయి.
- పెరిగే పిల్లలలో పెరుగుదల మందగించడం, అవిటిగా జన్మించుట జరుగుతాయి.
- రోగనిరోధక శక్తి తగ్గి వివిధ వాతావరణ పరిస్థితులను తట్టుకోలేక రోగాల బారిన పడుతాయి.

## శ్రేష్టమైన పొట్టేలు/ మేకపోతు మందలో ఉండటం వలన కలుగు లాభాలు :

1. మంచి జాతి లక్షణాలు కలిగిన పిల్లలు జన్మిస్తాయి
2. పిల్లలు ధృడంగా, ఆరోగ్యంగా, అధిక బరువు కలిగి వుంటాయి.
3. వ్యాధి నిరోధక శక్తి కలిగి మరణాల శాతం తక్కువగా ఉంటుంది.
4. పిల్లలు తొందరగా పెరిగి అమ్మకానికి లేదా పునరుత్పత్తికి త్వరగా వస్తాయి.
5. కవలలు పుట్టే అనువంశిక లక్షణాలు కలిగిన పొట్టేలు మందలో వుంటే మంద త్వరగా అభివృద్ధి చెందుతుంది.
6. ఒక గొర్రె 2 సంవత్సరాల కాలంలో 3 పిల్లలు ఈనాలంటే ఉత్తమమైన యాజమాన్య పద్ధతులతోపాటు, నాణ్యమైన పొట్టేలు మందలో వుండాలి.

## విత్తనపు పొట్టేలు ఎంపిక

పొట్టేలు మందకు మకుటం. తమ ప్రాంతానికి అనువైన జాతి పొట్టేళ్ళను మాత్రమే జీవాల పెంపకందార్లు ఎంపిక చేసుకోవాలి. విత్తనపు పొట్టేలు ఉత్తమమైన జాతి లక్షణాలు కలిగి, జీవకళ ఉట్టిపడుతుండాలి.

1. మందలో 20 నుండి 25 గొర్రెలకు ఒక పొట్టేలు వుండాలి.
2. చురుకుగా, ధృఢంగా,పుష్టిగా వుండాలి.లైంగిక శక్తి కలిగి గొర్రెల యెద లక్షణాలు గుర్తించి,జత కలవడానికి ఆసక్తి చూపేదై ఉండాలి.
3. తమ మందలో పుట్టిన పొట్టేలు పిల్లలను విత్తనపు పొట్టేలుగా ఉంచరాదు.
4. 2-2.5 సంవత్సరముల వయసున్న పొట్టేలును లేదా 2-4 పల్లు వేసిన పొట్టేళ్లను ఎంపిక చేసుకోవాలి.
5. సాధ్యమైనంత వరకు విత్తనం పొట్టేళ్లను ప్రక్కనున్న మందలో నుండి గాని ప్రక్క గ్రామము నుండి గాని, పొరుగు జిల్లా నుండిగాని, లేదా ప్రభుత్వ ఫారముల నుండి ఎంపిక చేసుకొని విత్తనపు పొట్టేలుగా వాడినచో పుట్టే పిల్లలు ఉత్తమ జాతి లక్షణాల కలిగి, అధిక బరువుతో, ఆరోగ్యంగా జన్మించి మరణాల సంఖ్య తగ్గుతుంది.
6. శరీర బరువు తగిన విధంగా ఉండాలి. ముఖ్యంగా దక్కని జాతి పొట్టేలు సుమారుగ 25-30 కిలోల బరువు మరియు 30-40 కిలోల బరువున్న నెల్లూరు జాతి పొట్టేలు ఎంపిక చేసుకోవాలి.
7. పొట్టేళ్ళను ప్రతి రెండు సంవత్సరములకొకసారి తప్పనిసరిగా మార్చి కొత్తవాటిని ప్రవేశ పెట్టినట్లయితే ఆశించిన రీతిలో పెరుగుదల, పునరుత్పత్తిని సాధించవచ్చును.

## విత్తనపు పొట్టేలు జతకలుపు సమయానికి (crossing time) ముందు సంసిద్ధం చేయుట

1. పొట్టేలును సంతానోత్పత్తికి ఉపయోగించుటకు 2,3 నెలలు ముందుగా ఆరోగ్య పరీక్షలు చేయాలి.
2. క్రాసింగ్ సీజన్ పూర్తి అయిన 2,3 నెలలకు పొట్టేలు ఆరోగ్యం పరిశీలించాలి.
3. పొట్టేలు ఆరోగ్యముగా, పుష్టిగా, జబ్బులు, గాయాలు లేకుండా వుండాలి.
4. లైంగికపరమైన సుఖవ్యాధులు లేకుండా చూడాలి.
5. వృషణాలు రెండు, సమానంగా,గాయాలు,గడ్డలు,వాపు లేకుండా వుండాలి.
6. బ్రీడింగ్ సీజన్ కు 2 నెలల ముందు నుంచి పొట్టేలుకు నాణ్యమైన మేతను అందించాలి. 20% మాంసకృత్తులు ఉన్న దాణా మరియు కాయ ధాన్యపు గ్రాసాన్నిఇవ్వాలి.
7. సంవత్సరం పొడవునా పొట్టేలును మందలో ఉంచరాదు. చూడి గొర్రెలను పొడిచి ఇబ్బంది పెడతాయి.ఇతర గొర్రెల వెంటపడి మేయకుండా చికాకు పెడతాయి.
8. పొట్టేలును అధిక వర్షము, వేడి, చలిగాలుల నుండి రక్షించాలి. వాతావరణ పరిస్థితి వీర్య నాణ్యత మీద ప్రభావము చూపుతుంది.
9. బ్రీడింగ్ సీజన్ కు ముందు A, D, E విటమిన్లు యివ్వాలి.

## ఆంధ్ర తెలంగాణాకు అనువైన జాతులు

1. నెల్లూరు జాతి. ఇందులో 3 రకాలు
   a. జోడిపి జాతి - నెల్లూరు, చిత్తూరు,ప్రకాశం,గుంటూరు,
   b. బ్రౌన్ జాతి -నెల్లూరు, కడప,కర్నూలు అనంతపురం
   c. పల్లా జాతి -నెల్లూరు ,అనంతపురం.
2. దక్కని జాతి -తెలంగాణ, కర్నూలు
3. బళ్ళారి జాతి తెలంగాణ, అనంతపురం, కర్నూలు


Nellore Brown ram


Nellore Jodipi


Deccan ram


కురబలకోట ఉమెన్ ఫార్మర్ ప్రొడ్యూసర్స్
మ్యూచువల్లి ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్
అంగళ్ళు, అంగళ్ళు పోస్టు
కురబలకోట మండలం, చిత్తూరు జిల్లా - 517350
ఫోన్: 9666 259071

వాల్మీకిపురం ఫార్మర్ ప్రొడ్యూసర్స్
మ్యూచువల్లి ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్
పాత సొసైటీ బిల్డింగ్, బైపాస్ రోడ్డు
వాల్మీకిపురం మండలం, చిత్తూరు జిల్లా - 517299
ఫోన్: 9666 259071

నల్లమాడ మండల వ్యవసాయ ఉత్పత్తి దారుల
పరస్పర సహాయక సహకార సమాఖ్య లిమిటెడ్
సి ఈ ఓ పేరు; ఎన్ నర్సింహప్ప
ఫోన్ నెంబర్: 8886468544
మండల్: నల్లమాడ విలేజ్
అనంతపురం
పిన్ కోడ్: 515501

శ్రీ సిద్దేశ్వర వ్యవసాయ ఉత్పత్తి దారుల
పరస్పర సహాయక సహకార సంఘం
సి ఈ ఓ పేరు ; నాగేంద్ర
ఫోన్ నెంబర్: 9502466580
మండల్: గుడిబండ విలేజ్
అనంతపురం
పిన్ కోడ్: 515271